తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
11 ఆగస్టు 2026

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా బ్యూరో ఆగస్టు 10 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లాలో మహిళలు, యువతులు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ యూనిట్లు నిరంతరం పనిచేస్తున్నాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, బాలికలు ఆకతాయిల వేధింపులు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గృహహింస, లైంగిక వేధింపులు లేదా ఇతర ఏ విధమైన అన్యాయాలకు గురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని ఆయన కోరారు.

విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థినులు బస్టాండ్లు, పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, కాలనీలు వంటి ప్రాంతాల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌కు గురైనప్పటికీ,ఉద్యోగ మహిళలు తమ కార్యాలయాల్లో వేధింపులకు గురైనప్పటికీ వెంటనే షీ టీమ్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.మహిళలు మరియు బాలికలపై జరిగే వేధింపుల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గృహహింసకు గురవుతున్న మహిళలు కూడా మౌనంగా బాధపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, బాధితులకు అవసరమైన న్యాయం అందించేందుకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.మహిళల ఫిర్యాదులపై సత్వర స్పందనతో పాటు నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో గ్రామాలు, పట్టణాల్లో మహిళా భద్రత,సైబర్ నేరాల నివారణ, సామాజిక మాధ్యమాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫేస్‌బుక్,వాట్సాప్,ఇన్‌స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా వేదికలను ఉపయోగించే సమయంలో అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

మైనర్ బాలికలను వేధించడం, లైంగికంగా వేధించడం వంటి ఘటనల్లో సంబంధిత నిందితులపై పోక్సో చట్టం కింద కఠిన కేసులు నమోదు చేసి చట్టప్రకారం శిక్షించేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయలేని మహిళలు, బాలికలు లేదా వారి కుటుంబ సభ్యులు షీ టీమ్ ఫోన్ నెంబర్ 8712670398 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు

## బాల్య వివాహాల నిర్మూలనలో
# మత పెద్దల పాత్ర కీలకం: కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట జిల్లా బ్యూరో ఆగస్టు 10(జనంసాక్షి):** బాల్యవివాహాల నిర్మూలనలో మతపెద్దల పాత్ర కీలకమని నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బాల్య వివాహాల నిరోధక చట్టం-2006ను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, బాల్య వివాహాల నివారణలో మత పెద్దల పాత్రపై అవగాహన కల్పించేందుకు పూజారులు, ఖాజీలు, పాస్టర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సదస్సు ఈ నెల12 న ఉదయం 10.00 గంటలకు

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, సింగారం 'చౌరస్తా' లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన, సామాజిక, ఆరోగ్యపరమైన దుష్పరిణామాలు,అలాగే బాల్య వివాహాలను అరిక ట్టడంలో మత పెద్దలు పోషించాల్సిన బాధ్యతలు,వారి పాత్రపై ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా అవగాహన కల్పించనున్నారన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయ తీల పరిధిలో ఉన్న పూజా రులు, ఖాజీలు, పాస్టర్లను గుర్తించి, వారికి వ్యక్తిగతం గా ఆహ్వానం అందించి, కార్యక్రమానికితప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీఅధికారి,మున్సిపల్ కమిషనర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారు లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలె క్టర్ ఆదేశించారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ఈ మత పెద్దలు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# వందల ఏళ్ల దారిని బంద్ చేశారు





- **కర్ని గ్రామంలో రైతుల గోస**

**మక్తల్, ఆగస్టు 10 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా మక్తల్ మండల పరిధిలోని కర్ని గ్రామంలో వందల ఏళ్లుగా వాడుకలో ఉన్న వ్యవసాయ దారిని మూసి వేయడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరతరాలుగా సర్వే నంబర్లలోని తమ పొలాలకు వెళ్లేందుకు ఎద్దుల బండ్లు, కూలీలు అదే దారిని నమ్ముకుని జీవనం సాగిస్తుండగా, ఇటీవల అదే ప్రాంతంలోని సర్వే నంబర్ 955లో ఏర్పాటు చేసిన కోళ్ల ఫామ్ వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

ఎన్నో దశాబ్దాలుగా ఉన్న దారిని అకస్మాత్తుగా మూసివేసి, పొలాలకు వెళ్లే మార్గం లేదంటే తమ పరిస్థితి ఏమిటని రైతులు వాపోతున్నారు. కోళ్ల ఫామ్ నిర్వాహకులు తమ వాహనాల రాకపోకల కోసం అసైన్డ్ భూములలో రోడ్డు నిర్మించుకుని, స్థానిక రైతులను మాత్రం పొలాలకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా, పొలాలకు ఒండ్రుమట్టి తోలుకుంటున్న వాహనాలను నిలిపివేసి, ఆ మట్టిని కోళ్ల ఫామ్ ప్రాంగణంలోనే వేయించుకుంటూ రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు, భద్రతా లోపాలు...**

కోళ్ల ఫామ్ దగ్గర వ్యర్థాలు నిల్వ చేసేందుకు తీసిన గుంతలు రైతులు, కూలీలకు మృత్యుపాశాలుగా మారాయని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. పొలాలకు వెళ్లే వృద్ధులు, రైతుకూలీలు ఈ గుంతలలో పడి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని, ఇప్పటికే రాత్రివేళల్లో రక్షణగా ఉండే పెంపుడు కుక్కలు ఆ గుంతలలో పడి మృతి చెందాయని తెలిపారు. ఎలాంటి ప్రమాద హెచ్చరికల బోర్డులు లేవు, కనీసం నిర్మాణం చేపట్టిన కోళ్ల ఫామ్ కు చెందిన నేమ్ బోర్డు లేకపోవడం గమనార్హం. ఇప్పటికే ఉన్న కోళ్ల ఫామ్‌కు అదనంగా మరో కొత్త నిర్మాణం కూడా చేపడుతున్నట్లు రైతులు తెలిపారు. విద్యుత్ సరఫరా కోసం కేవలం నాలుగు అడుగుల ఎత్తులో ఫెన్సింగ్ స్తంభాల ద్వారా లైన్లు లాగడంతో రాత్రి వేళల్లో పొలాలకు వెళ్లే రైతులకు ఎప్పుడు ఎలాంటి విద్యుత్ ప్రమాదం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. కోళ్ల ఫామ్ నుంచి వస్తున్న దుర్వాసనతో చుట్టుపక్కల రైతులు వ్యవసాయ పనులు చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీ పరిధిలో ఎలాంటి వాణిజ్య, పారిశ్రామిక లేదా కోళ్ల ఫామ్ నిర్మాణాలు చేపట్టాలన్నా గ్రామ పంచాయతీ నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టినా, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించినా, ప్రజారోగ్యానికి భంగం వాటిల్లేలా వ్యర్థాలను నిల్వ చేసినా పంచాయతీ కార్యదర్శికి వాటిని తొలగించే లేదా సీజ్ చేసే అధికారాలుంటాయి. అలాగే, తెలంగాణ ల్యాండ్ రెవెన్యూ చట్టం, అసైన్డ్ భూముల నిబంధనల ప్రకారం.. ప్రభుత్వం పేదలకు కేటాయించిన అసైన్డ్ భూములలో ఇష్టానుసారంగా రోడ్లు వేసుకోవడం, లేదా వందల ఏళ్లుగా ప్రజలు, రైతులు రాకపోకలు సాగిస్తున్న సంప్రదాయ దారులను అడ్డుకోవడం చట్టవిరుద్ధం. రెవెన్యూ రికార్డులలో ఉన్న దారులను మూసివేయడం లేదా దారి మార్చడం వంటి చర్యలకు పాల్పడితే రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

ఇప్పటికైనా రెవెన్యూ, పంచాయతీ అధికారులు స్పందించి, కోళ్లఫామ్ నిర్మాణాలను నిబంధనల మేరకు పరిశీలించాలని, రైతుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా వెంటనే దారిని పునరుద్ధరించాలని కర్ని గ్రామ రైతులు కోరుతున్నారు.




**పంచాయతీ కార్యదర్శి వివరణ...**


ఈ అంశంపై కర్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి మోహన్‌ను వివరణ కోరగా..

మిగతా 5లో..

# తక్షణమే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలి

- **ఉత్తం కుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు లేఖ**




T. HARISH RAO
M.L.A.

Contd...2nd Page

**సిద్దిపేట బ్యూరో, (జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో వివిధ జిల్లాలోని రిజర్వాయర్‌లు అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, నృసింహ (బస్వాపూర్) రిజర్వాయర్ లను నింపి సుమారు 4లక్షల ఎకరాల ఆయకట్టు పరిధిలోని రైతుల ప్రయోజనాల దృష్ట్యా కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా మోటార్లను ఆన్ చేసి వెంటనే నీటి పంపింగ్ చేయాలని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు రైతు ల పక్షాన లేఖ వ్రాసారు..

ప్రస్తుత వానాకాలం పంట సీజన్ రైతులు ఇటు ఎలినినో వల్ల తక్కువ వర్షాభావం, అటు ప్రాజెక్టుల్లో రిజర్వాయర్ లలో నీటిని సకాలం లో నింపక పోవడం తద్వారా పంటల సాగు ముందుకు సాగక రైతులు తీవ్ర ఆందోళన లో ఉన్న విషయం లేఖలో పేర్కొన్నారు.. ఇటీవల ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వలన వచ్చే వరదను తద్వారా ప్రతి నీటి చుక్కని ఒడిసి పట్టి సకాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు పంప్ లను ఆన్ చేసి రైతుల ప్రయోజనాల దృష్ట్యా నీటి పంపింగ్ ప్రారంభించాలని రైతుల పక్షాన డిమాండ్ హరీష్ రావు లేఖ ద్వారా డిమాండ్ చేశారు.. కాళేశ్వరం ప్రాజెక్టు లో అంతర్భాగం అయిన మిడ్ మానేరు రిజర్వాయర్ పూర్తి నీటి సామర్థ్యం 27 టి ఎం సి లు, ప్రస్తుతం సుమారు 22 టి. ఎం సి ల నీటి లభ్యత ఉందని... అదేరకంగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల వలన గోదావరి లోని వరద నీటి లభ్యత కూడా ఏర్పడనుందన్నారు... ఇట్టి విషయం దృష్టిలో ఉంచుకొని మిడ్ మానేరు నుండి మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ ప్రారంభించాలని, తద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు లో అంతర్భాగమైన అన్నపూర్ణ (అంతగిరి ), రంగనాయక సాగర్, మల్లన్న సాగర్,కొండపోచమ్మ సాగర్, నృసింహ ( బస్వాపూర్ ) తదితర రిజర్వాయర్ లను, వాటి పరిధిలోని చెరువులను, చెక్ డ్యామ్ ల అన్నింటిని నింపి సుమారు 4లక్షల ఎకరాల కు నీరందించేలా చర్యలు చేపట్టలన్నారు.. రైతు సాగు ప్రయోజనాలు తీర్చడానికి ఏ మాత్రం ఆలస్యం చేయకుండా నీటి పంపింగ్ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నానని లేఖ ద్వారా చెప్పారు.. అదేవిదంగా లోయర్ మానేరు డ్యామ్ పూర్తి నీటి సామర్థ్యం 24 టి. ఎం. సి లు, ప్రస్తుత నీటి లభ్యత 6.9 టి ఎం. సి లు ఉన్నాయి. మిడ్ మానేరు నుండి లోయర్ మానే కు నీటిని నింపి నేటి ఎస్సారెస్పీ స్టేజ్ 2 లోని ఆయకట్టు కు నీరు అందించి రైతులను అదుకోవాలని విజ్ఞప్తి చేశారు.గత యాసంగి పంట లో కాళేశ్వరం ప్రాజెక్టు లోని పై రిజర్వాయర్ల ఆయకట్టు పరిధిలో 4లక్షల ఎకరాలు సాగు అయిన విషయం గుర్తించి ఈ వానాకాలం పంటకి అదేవిదంగా వచ్చే యాసంగి పంటకు కూడ సాగు నీరు అందించేల కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగంలోని అన్ని రిజర్వాయర్ నింపి తద్వారా వాటి అనుసంధానం గా నిర్మించిన కాలువ లు, చెరువు లు చెక్ డ్యామ్ ల అన్నింటిని నింపి రైతుల్లో నెలకొన్న ఆందోళనను తొలగించి రైతు ప్రయోజనాల. దృష్ట్యా రాజకీయలకు అతీతంగా వెంటనే నీటి పంపింగ్ ప్రారంభించేల చర్యలు చేపట్టాలని లేఖలో కోరారు.

# నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు
- సంగారెడ్డి కొత్త బస్టాండు ముందు రాస్తారోకో



**సంగారెడ్డి, ఆగస్టు 10(జనంసాక్షి):** దేశం కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంభించడంతో పాటు దేశాన్ని అమెరికా అధ్యక్షుడి ముందు మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ మోకరిల్లుతున్నాడని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు ఆరోపించారు.
సోమవారం సంగారెడ్డిలో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జైల్భరో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బీజేపీ అవలంబిస్తున్న ప్రజా, కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపై దేశ వ్యాప్తంగా జైల్భరో కార్యక్రమం జరుగుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జి.జయరాజు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం. ఉపాధ్యక్షుడు బాగారెడ్డి, సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, వ్యకాస నాయకుడు అశోక్, వివిధ కంపెనీల యూనియన్ల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# సంస్థల నిర్మాణానికి విద్యార్థులు పునాదులు వేయాలి





**అమీన్పూర్, ఆగస్టు 10 (జనంసాక్షి):** విద్యార్థి దశ నుంచే పరిశోధనలు, సంస్థల నిర్మాణానికి పునాదులు వేయాలని మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం తూర్పు చెందిన ఫౌండర్ ఫోర్ జి ఎక్స్ వ్యవస్థాపకుడు బిజెపి విద్యార్థి ఆధ్వర్యంలో మాదాపూర్‌లో ఇంజనీరింగ్ విద్యార్థులకు పరిశీలనాత్మక సలహాలు స్టార్టప్‌లవై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చే సిన జగదీశ్వర్ గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఫౌండర్ ఫోర్జి ఎక్స్ వ్యవస్థాపకుడు ఆక్కినపల్లి రాఘవ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి వారిలో ఆలోచన పరిశీలనాలు వాటి ఆచరణకు కావలసిన వనరులను సిద్ధం చేసుకోవాలన్నారు. అందుకు కావలసిన ఆర్థిక పెట్టుబడులను సాధించే దిశగా ఫౌండర్ ఫోర్జి ఎక్స్ కృషి చేస్తుందన్నారు. ఏర్పాటు చేయబోయే సంస్థలకు న్యాయ సలహాలు ఇచ్చేందుకు సుజిత్ వర్మ ముందుకు వచ్చారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు వారి పరిశోధనలు స్టార్టర్స్‌గా మార్చేందుకు ఆర్థిక పెట్టుబడులు పెట్టేందుకు శివ గణేష్ కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభు త్వ ఇన్నోవేషన్స్ అధికారి సాహెల్ రాజ్ సుమన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నత్తి మల్లేష్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలి



**తూప్రాన్, ఆగస్టు 10(జనంసాక్షి):** జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకుంటున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాష బోయిన చంద్రశేఖర్ తెలిపారు. నత్తి మల్లేష్ జన్మదిన సందర్భంగా శాలువాతో సన్మానించారు. జన్మదిన సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎర్రశేఖర్ నాగరాజు సురేష్ చుక్క కళ్యాణ్ సాత్విక్ కేసరి రాజు శ్రీకాంత్ చందు తదితరులు పాల్గొన్నారు.

# మూడోరోజు కొనసాగుతున్న సప్తాహ భజన



**మల్దకల్,ఆగస్టు 10 (జనంసాక్షి):** సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తూ ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం మూడోరోజు సంకాపురం, బిజ్వారం పార్చర్ల, ఆరగిద్ద శంకర్ నగర్, ఈదుల గార్లపాడు గ్రామాల చెందిన భజన భక్తాదులు, సప్తాహ భజన కార్యక్రమంలో పాల్గొనగా ఆలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీ కృష్ణమాన్య పట్వారి ప్రహ్లాదరావు,ఈవో సత్యచంద్రా రెడ్డి,పూజారులు ఆధ్వర్యంలో జరుగుతుంది.వరుణ దేవుని కరుణ ప్రతి ఒక్కరికి ఉండాలని శ్రీ తిమ్మప్ప స్వామి ఆశీస్సులతో సుభిక్షంగా వర్షాలు కురవాలని ప్రార్థించారు. అనంతరం అన్నదాన సత్రంలో భజన భక్తులకు ఐజ పట్టణానికి చెందిన బొజ్జయ్య శెట్టి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖరరావు, కొంకల ప్రసాదాచారి, సోమన్న,తిమ్మప్ప,భజన మండలి సభ్యులు,వాల్మీకి పూజారులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు ఉద్యమం

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి
- జైల్ భరో కార్యక్రమంలో భాగంగా రహదారిపై రాస్తారోకో




**తూప్రాన్, ఆగస్టు 10(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమం చేస్తామని, పేదల పొట్టలు గొట్టి సంపన్నులకు సేవలు చేస్తున్న మోడీ నిరంకుశ విధానాలపై లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు ఉద్యమం చేస్తామని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి తెలిపారు.
కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా జైలుభరో పిలుపులో భాగంగా రాస్తారోకో చెప్పటారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్, విధానాలపై దేశవ్యాప్త ఉద్యమం చేస్తున్నామని అన్నారు. 12 ఏండ్ల నుండి దేశాన్ని పరిపాలిస్తున్న మోడీ దేశ సంపదను పెట్టుబడిదారులకు కట్టాబేదుతున్నారని కార్పొరేట్ విధానాలు అమలు చేసి ప్రజలపై భారం వేసే హక్కు మోడీకి ఎక్కడిదని అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ ఎవ్వరి ప్రయోజనాల కోసం అమలు చేస్తున్నారని విమర్శించారు. లేబర్ కోడ్స్ అమలు చెయడం అంటే కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు దోచిపెట్టడమే అవుతుందని అన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రయివేట్ చేసి రైతులపై భారలు వేయాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని గుర్తుచేసారు . ఉచిత విద్యుత్ను రద్దు చేసి రైతులపై భారలు వేస్తుందని అన్నారు. ప్రయివేట్ విద్యుత్ సంస్థల లాభాలా కోసం ప్రభుత్వ విద్యుత్ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని, రైతులతో పాటు ఇండ్లకు స్మార్ట్ మీటర్స్ బిగించాలని మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొడుతామణి అన్నారు. ఉచిత విద్యుత్ రద్దు చేయడానికి మోడీ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు. విత్తన సవరణ చట్టం అమలు చేసి విదేశీ విత్తనా సంస్థలకు లాభాలు తేవడమేనా దేశభక్తి అని అన్నారు. స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందల వలన దేశంలోని రైతులను వ్యవసాయ రంగం నుండి బయటకు నెట్టెందుకు కుట్రలు చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా మోడీ నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారని అన్నారు.
జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు విబిగ్రామ్ జి పథకాన్ని అమలు చేస్తున్నారని, గ్రామీణ ప్రాంతంలోని ఉపాధి కూలీల పొట్టగొట్టేందుకు మోడీ చేస్తున్న కుట్రలు తిప్పోకోడతామణి అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మోడీ ప్రభుత్వ విధానాలపై ఉద్యమం చేస్తామని హేచ్చరించారు.
ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాబు, ఎల్లమ్.కృష్ణ. మురళీ, నాగరాజు, శ్రీను, బలమని.భాగ్యమ్మ, నెల్లరా, సులోచన. జ్యోతి పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సేవలో మరో అడుగు... మాతృత్వానికి మరో భరోసా!

- కొల్చారం మండలంలో 300 మంది గర్భిణీలకు ఉచితంగా ప్రోటీన్ కిట్ల పంపిణీ
- తల్లి ఆరోగ్యంగా ఉంటేనే.. బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తాడు: ఆవుల రాజిరెడ్డి





**కొల్చారం, ఆగస్టు 10 (జనంసాక్షి):** కొల్చారం మండలంలోని గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో 'మాతృదేవోభవ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 300 మంది గర్భిణీ స్త్రీలకు ఉచితంగా ప్రోటీన్ కిట్లను పంపిణీ చేశారు. కొల్చారం మండల కేంద్రంలోని బాబా గార్డెన్స్‌తో పాటు రంగపేటలోని శ్రీ రంగనాయక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమాల్లో గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ కిట్లను అందజేశారు.
ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలకు అవసరమైన పోషకాహారం అందించడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యానికి తోడ్పడాలనే ఉద్దేశంతో 'మాతృదేవోభవ' కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి తల్లి ఆరోగ్యంగా ఉండటం, ప్రతి బిడ్డ ఆరోగ్యంగా జన్మించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలతో కలిసి ఆవుల రాజిరెడ్డి భోజనం చేశారు. వారితో ఆప్యాయంగా మాట్లాడి ఆరోగ్య పరిస్థితులు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ఆరుగురు పట్టువేత



**మక్తల్ ఆగస్టు 10 (జనంసాక్షి):** మండల పరిధిలోని కల్లంగడ్డ వద్ద పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను సోమవారం మక్తల్ పోలీసులు అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి పేకాట స్థావరంపై తనిఖీలు నిర్వహించారు. వారి వద్ద నుంచి రూ.9,630 నగదు, 5 సెల్‌ఫోన్లు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నారు.
అరెస్టయిన వారిపై గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. మండలంలో జూదం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, గ్రామాల్లో ఇలాంటి చర్యలపై పోలీసుల నిఘా నిరంతరం ఉంటుందని ఎస్ఐ రాజు హెచ్చరించారు

# మంత్రి జూపల్లికి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్



**పెబ్బేరు, ఆగస్టు 10(జనంసాక్షి):** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదినాన్ని పురస్కరించుకుని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం పెబ్బేరు గెస్ట్ హౌస్‌లో మంత్రిని కలిసి, శాలువాతో సత్కరించి పూలబోకే అందించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని, నిరంతరం ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, మాజీ సర్పంచులు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, బుర్రమోని రాములు, రణధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్ లో సీఐటీయూ శ్రేణుల నిరసన



**న్యాల్‌కల్, ఆగస్టు 10, (జనంసాక్షి):** రైతులకు నష్టం కలిగించే విద్యుత్ బిల్లు చట్టాన్ని రద్దు చేయాలని, రైతులు, కార్మికులను అన్నివిధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ.. న్యాల్ కల్ లోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట సోమవారం "జైల్ బరో" కార్యక్రమంలో భాగంగా నిరసన, రాస్తారోకో, ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. జహీరాబాద్ డివిజన్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి సంగయ్య ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కార్మిక సంఘం శ్రేణులు నిరసనలో పాల్గొని ధర్నా చేపట్టారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని, వీబిజీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం శ్రేణులు అమృత,శోభ,సునీల్,గణపతి,సునీత,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- **ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు అందె అశోక్**
- **చేర్యాలలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జైల్ భరో**

**చేర్యాల, ఆగస్టు 10 (జనంసాక్షి):** కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని ఏఐటీయూసీ సిదిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అందె అశోక్ పిలుపునిచ్చారు. కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త పిలుపు మేరకు చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐటీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం జైల్‌భరో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను పాల్పడుతుందని మోడీ ప్రభుత్వం విధానాలపై మండిపడ్డారు. కార్మికులు పోరాడి త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికులకు నష్టం కలిగించే విధంగా 8 గంటల పనిని 12 గంటల వరకు పెంచుకునేందుకు యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛనిస్తూ ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం స్థానంలో వీబీజీ రాంజీ పథకం తీసుకొచ్చి ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచారన్నారు. రైతులకు నష్టం కలిగించే విధంగా నూతన విద్యుత్ చట్టం, విత్తన సవరణ చట్టం తీసుకొచ్చారని దీనివల్ల రైతులకే కాకుండా వినియోగదారులకు కూడా నష్టం కలుగుతుందని తెలిపారు. అందుకని ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నందున వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి కార్మిక వర్గం చేత తగిన బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్‌మోహన్,నంగి కనకయ్య, గూడెపు సుదర్శన్, ఆత్కూరి కనకయ్య, బియ్య కిష్టయ్య, బీర్ల వెంకటయ్య, కల్యా కళావతి, తుమ్మ శాలమ్మ, తుమ్మ ఈస్తారి, తుమ్మ మీనయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# సరిహద్దు గ్రామాలనే టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్నారు

- **ఎలాంటి ఆనవాళ్లు దొరక్కుండా దుండగులు పరారవుతున్నారు**
- **చోరీల నియంత్రణ, శాంతి భద్రతలను కాపాడడంలో సీసీ కెమరాలె ఖీలకం**
- **మెరుగైన సమాజానికి సర్పంచ్‌తో పాటు ప్రతి పౌరుడి బాధ్యత**
- **జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్**

**న్యాల్‌కల్, ఆగస్టు 10, (జనంసాక్షి):** తెలంగాణ-కర్ణాటక సరిహద్దు, న్యాల్‌కల్ మండలంలోని సరిహద్దు గ్రామాలను టార్గెట్ చేస్తూ.. గుర్తు తెలియని దుండగులు తరచుగా చోరీలకు పాల్పడుతున్నారని, జిల్లా క్లూజ్ టీం, స్థానిక పోలీస్‌లకు ఎలాంటి ఆనవాళ్లు దొరక్కుండా ముందస్తుగా కళ్ళకు గంతులు కట్టుకొని, చేతులకు గ్లౌజులు ధరించి చోరీలకు పాల్పడి పరారవుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో.. కేవలం సీసీ కెమెరాల నిఘాద్వారానే కట్టడి చేయవచ్చని, అందుకు సర్పంచులు, ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా వహించి సీసీ కెమెరాల ఏర్పాటు కోసం తమవంతుగా కృషి చేయాలని జహీరాబాద్ డిఎస్పి సైదా నాయక్ స్పష్టం చేశారు. సోమవారం



ఉదయం జిల్లా పోలీస్ ఉన్నతాధికారి పరితోష్ పంకజ్ (ఎస్పీ) ఆదేశం మేరకు మండలంలోని హద్నూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్పంచులు, మీడియా బృందంతో కీలక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు, స్థానిక ఎస్సై సుజిత్ తో కలిసి నేర నియంత్రణ, సీసీ కెమెరాలు ఏర్పాటు, సామాజిక మాధ్యమాల వల్ల కలిగే ప్రయోజనాలు, నష్టాలను సమీక్షించారు. గ్రామ అభివృద్ధి, శాంతి భద్రతల విషయంలో సర్పంచులదే అతి కీలకమన్నారు. మండలంలో నిమ్జ్ భూ బాధితులు అధికంగా ఉండడంతో.. వారినే టార్గెట్ చేస్తూ.. గుర్తుతెలియని దుండగులు తరచుగా చోరీలకు పాల్పడుతున్నారని డిఎస్పీ వివరించారు. చోరీల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, తదితర




చర్యల నియంత్రణ కోసం జహీరాబాద్ పట్టణంలో రూ:1.60 కోట్ల మేరకు వెచ్చించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచులకు వివరించారు. మండలంలోని సర్పంచులు తప్పనిసరిగా తమ బాధ్యతగా భావిస్తూ.. ప్రధాన కూడలీలు, ప్రార్థన ఆలయాలు, జనసంచార ప్రదేశాలు, గ్రామ సరిహద్దు ప్రదేశాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, అధికార, విపక్ష పార్టీ నాయకులు డిఎస్పికి సన్మానించారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, పలువురు అధికార, విపక్ష పార్టీ శ్రేణులు, తదితరులు హాజరయ్యారు.

## ముక్కిసా లచ్చవ్వ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**బెజ్జంకి,ఆగస్టు10,(జనంసాక్షి):** మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ముక్కిసా లచ్చవ్వ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సోమవారం మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ పరామర్శించారు.



మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి,వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలి అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బెజ్జంకి మండల అధ్యక్షుడు పాకాల మైపాల్ రెడ్డి,లింగాల లక్ష్మణ్,శ్రీనివాస్ గుప్తా,తిరుపతి రెడ్డి,రాజిరెడ్డి, ఎలా శేఖర్ బాబు,అంజిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బాల్ రెడ్డి,జగన్ రెడ్డి,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో వామ పక్షాల జైల్ భరో



**నారాయణపేట, ఆగస్టు10(జనంసాక్షి):**కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నారాయణపేటలో సోమవారం వామపక్షాల నాయకులు జైల్‌భరో కార్యక్రమం నిర్వహించారు. వ్యతిరేక విధానాలు మానుకోవాలని కార్మిక -రైతు సంఘాల నాయకు లు డిమాండ్ చేశారు.కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు రైతులు స్థానిక మున్సిపల్ పార్కు దగ్గర సభ నిర్వహించి అనంతరం పాత బస్టాండ్, నర్సిరెడ్డి చౌరస్తా, కొత్త బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగించి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రం అనునిత్యం కార్మికులకు, రైతులకు వ్యతిరేకంగా, కార్పొరేట్స్ కు అనుకూలం గా తమ విధానాలు కొనసాగి స్తున్ననీ అన్నారు. కార్పొరేట్లకు పదహారు లక్షల కోట్ల రూపాయలు రుణాలు రద్దుచేసిన మోడీ యువతకు ఉద్యోగాలు, రైతులకు రుణమాఫీ, కార్మికులకు కనీస వేతనాలు, విద్యార్థులకు ఫీజు నెంబర్స్మెంట్ స్కాలర్షిప్, ఇవ్వడంలో వివక్షత చూపుతున్నదన్నారు. దేశ ప్రజలకు వ్యతిరేకంగా ఉంటూ సామ్రాజ్యవాద అమెరికాకు లొంగిపోయి తమ విధానాలు కొనసాగిస్తునందన్నారు. జాతీయోద్యమ స్ఫూర్తితో పోరాడాలని, అందులో భాగంగానే కార్మికులు రైతులు తమ హక్కులను సాధించుకోబడతారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, టియుసిఐ జిల్లా కార్యదర్శి బోయిన్ బోయిన్పల్లి రాము, జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాథ్, బి.నరసింహ, ఏఐయుకేఎస్ జిల్లా కార్యదర్శి యాదగిరి, నాయకులు ఛన్నా రెడ్డి, ఏ ఐ పీ కే ఎం ఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా సన్నాహక సమావేశం

- **మల్దకల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి**



**మల్దకల్, ఆగస్టు 10(జనంసాక్షి):** మండల కేంద్రంలోని బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, డీకే అరుణమ్మ సూచన మేరకు సోమవారం మల్దకల్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డివారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హర్‌ఘర్ తిరంగా ఇంచార్జి, బలిగేరా నల్లారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జాతీయ జెండాకు ప్రతి భారతీయుడితో అనుబంధం పెరిగిందన్నారు.

ప్రతి ఇంటిలో బీజేపీ కార్యకర్తలు పౌరులందరూ ఆగస్టు 15లోగా జాతీయ జెండాను తమఇళ్లపై ఆవిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈనెల 12 13 తేదీలలో పట్టణ కేంద్రంలో భారీ జనసమూహంతో తిరంగా యాత్ర నిర్వహించి, జాతీయ జెండా గౌరవాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దామ నాగరాజు, తిమ్మన్న, రెడ్డప్ప,వెంకటేశు, తిమ్మప్ప, దరిసెల్లి, వాసిరెడ్డి వెంకట్రామిరెడ్డి, బలరాము, నరసింహులు,ఈరన్న గౌడ్, నరసింహులు, హనుమన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ ప్రైవేటీకరణ విధానాలను రద్దు చేయాలి

- **రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో**



**చేర్యాల, ఆగస్టు 10 (జనంసాక్షి):** దేశ సంపదను కొల్లగొడుతున్న కార్పొరేట్ ప్రైవేటీకరణ విధానాలను రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి క్క వెంకట మావో డిమాండ్ చేశారు. సోమవారం చేర్యాల పాత బస్టాండ్ వద్ద రహదారిపై రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వము అనుసరిస్తున్న విధానాలపైపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్డి ఇబ్రహీం, బండకింది అరుణ్ కుమార్,ఆముదాల నర్సిరెడ్డి, పోలోజు శ్రీహరి, బోయిని మల్లేశం, ముస్త్యాల ప్రభాకర్, నంగి మైసయ్య, ఆముదాల రంజిత్ రెడ్డి, తుప్పతిరాజు, మాచర్ల విష్ణుమూర్తి, ఎర్రబోస్ అశోక్, తుమ్మలపల్లి అనిల్, సూర్ణ తిరుపతి, మోకు దేవేందర్ రెడ్డి ,నాగపురి కనకయ్య, మోకు ఇంద్రం, జిడాల చంద్రయ్య, దాసరి కనకయ్య, సూర్ణ తిరుపతి, రేపాక కుమార్, గుండ్ర రవీందర్ ,పాల వెంకటేశం, పడిదం వీరమని, సౌభాగ్య, వెంకటలక్ష్మి, కనక లక్ష్మి, రజిత, సుశీల, డోనికల కనుక లక్ష్మి, చెరుకు యాదగిరి, కత్తుల నరసింహారెడ్డి, తాడూరి నర్సింలు, గర్నపల్లి చంద్రం, మంచాల నారాయణ, ఆవుశరల మోహనయ్య, యాడారం బ్రహ్మయ్య, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీవి కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు...

- రాజ్యాంగ స్ఫూర్తిని నీరు గారుస్తున్న కేంద్ర ప్రభుత్వం...
- క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో బిజెపి విధానాలపై పోరాటాలు...
- సిఐటియు ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా రాస్తారోకో...



**అమీన్‌పూర్, ఆగస్టు 10(జనంసాక్షి):**
కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసి, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇచ్చి, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు పాండురంగ రెడ్డి డిమాండ్ చేశారు . సిఐటీయు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా సోమవారం అమీన్ పూర్ లో భారీ ర్యాలీ నిర్వహించి, ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు పాండురంగారెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు నర్సింహారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులు కర్షకులు ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దేశంలోని ప్రజల సమస్యలను పట్టించుకోకుండా అదాని, అంబానీ, బడా పెట్టుబడిదారులకు సేవ చేస్తున్నారని అన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలు చేస్తుంటే నిర్బంధాలను ప్రయోగిస్తూ అణిచివేస్తున్నారని ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను యజమానుల తొత్తులుగా మార్చి కార్మికులను బానిసలుగా చేశారని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని అనేక పోరాటాలు చేశామన్నారు. గ్రామీణ పేదలకు పని కల్పించాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం తెచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరు కార్చారని అన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెద్ద ఎత్తున పెరుగుతున్న పట్టించుకోవడం లేదన్నారు. విద్యా ఉద్యోగాలు లేక యువత పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తుంటే వారి సమస్యలను సానుకూలంగా స్పందించకుండా దౌర్జన్యంగా పోలీసులతో కొట్టి కేసులు పెట్టి అణచివేస్తున్నారని అన్నారు. మోడీ విధానాల పట్ల విసిగిపోయిన ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తున్నారని క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో ఆ ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాయిని లలిత, సునీత, సిఐటియు నాయకులు జార్జ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రదీప్, మణిరాజు,వీరస్వామి,జిలాని వివిధ పరిశ్రమల కార్మిక నాయకులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వంకాయల సుగుణకు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి నివాళి



**మెదక్ మండలం, ఆగస్టు 10(జనంసాక్షి):**
మెదక్ మండలం రాయన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వెంకట్ తల్లి వంకాయల సుగుణ ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం.పద్మా దేవేందర్ రెడ్డి సోమవారం రాయన్ పల్లి గ్రామానికి చేరుకుని సుగుణ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుమారుడు వెంకట్, భర్త లక్ష్మీనారాయణను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనారోగ్యంతో సుగుణ మృతి చెందడం చాలా బాధాకరమని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. వీరి వెంట జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్యరెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షుడు అంజగౌడ్, మాజీ సర్పంచ్ నాగులు, నాయకులు బద్రి, బాలయ్య, నర్సగౌడ్, నర్సింలు, గ్రామస్థులు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# హర్ ఘర్ తిరంగా దేశభక్తికి ప్రతీక

- బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు పట్లోళ్ల మల్లిక అశోక్



**మెదక్ టౌన్, ఆగస్టు 10(జనంసాక్షి):**
జెండా అంటే కేవలం మూడు రంగుల వస్త్రం కాదు మన త్యాగాలకు ప్రతీక, మన దేశ గౌరవానికి ప్రతీక, మన భారతీయుల ఐక్యతకు ప్రతీక అని మెదక్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ పట్లోళ్ళ మల్లిక అశోక్ అన్నారు. ప్రతీ ఒక్కరు ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించి హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములఅయ్యారని తెలిపారు.
ఈ సందర్భంగా ప్రతి భారతీయుడికి మన భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలని ప్రతి హృదయంలో భారతమాతపై గర్వం నిండాలని కులం, మతం, ప్రాంతం అనే భేదాలు పక్కనపెట్టి, "ముందుగా మనం భారతీయులం" అనే భావనతో దేశ ఐక్యతను చాటుదామని పిలుపు ఇచ్చారు. బీజేపీ కార్యకర్త, ప్రతి దేశభక్తుడు, ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వాములై మన జాతీయ జెండాకు గౌరవం అందిద్దామని జెండా గౌరవం మన దేశంగర్వంఐక్యతే బలం అని సందేశం ఇచ్చారు.

## భర్త మద్యానికి బానిస..

# మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

- కుటుంబ పోషణపై ఆందోళన.. ఇంట్లో ఉరి వేసుకుని బలవన్మరణం



**కొల్చారం, ఆగస్టు 10 (జనంసాక్షి):**
కొల్చారం గ్రామానికి చెందిన డొంకెన కృష్ణవేణి (38) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన సోమవారం వెలుగుచూసింది. కుటుంబ పరిస్థితులు, భర్త మద్యానికి బానిసై బాధ్యతగా వ్యవహరించకపోవడంతో కొంత కాలంగా ఆమె తీవ్ర మనస్తాపానికి గురైనట్లు మృతురాలి తల్లి కొరంపల్లి లక్ష్మి పోలీసులకు తెలిపింది.
లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణవేణి భర్త కృష్ణ కొంతకాలంగా ఎలాంటి పని చేయకుండా మద్యం సేవిస్తూ తిరుగుతున్నాడని, దీంతో కుటుంబంపై అప్పులు పెరిగి పోషణ కూడా సక్రమంగా సాగడం లేదని పేర్కొంది. భర్తకు పలుమార్లు నచ్చజెప్పినా తన ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో కృష్ణవేణి కొంతకాలంగా తీవ్రంగా బాధపడుతున్నట్లు తెలిపింది.
సోమవారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో తన మనవడు వచ్చి కృష్ణవేణి ఇంట్లో ఉరి వేసుకుందని చెప్పడంతో వెంటనే అక్కడికి వెళ్లినట్లు లక్ష్మి తెలిపింది. ఇంట్లో కృష్ణవేణి ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించడంతో తాను, తన మనవడు కలిసి కిందకు దించి చూడగా అప్పటికే మృతి చెందినట్లు పేర్కొంది.
సమాచారం అందుకున్న కొల్చారం పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# లేబర్ కోడ్లు రద్దయ్యే వరకు ఉద్యమం..

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు



**నర్సాపూర్, ఆగస్టు 10(జనంసాక్షి):**
కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు అన్నారు. పేదలపై భారాలు మోపుతూ సంపన్నులకు అనుకూల విధానాలను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తోందని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ సంఘాల జాతీయ జైల్‌భరో పిలుపులో భాగంగా సోమవారం నర్సాపూర్‌లో ర్యాలీ నిర్వహించారు. చిల్డ్రన్స్ పార్క్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టి బస్టాప్ వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు.
ఈ సందర్భంగా కడారి నాగరాజు మాట్లాడుతూ.. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం సాగుతోందన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడం ద్వారా కార్మికుల హక్కులను హరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. లేబర్ కోడ్ల అమలు వల్ల కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు దోచిపెట్టే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.
విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించి రైతులు, సామాన్యులపై భారాలు మోపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఉచిత విద్యుత్‌ను రద్దు చేయడం, ప్రభుత్వ విద్యుత్ సంస్థలను నిర్వీర్యం చేయడం, రైతులతోపాటు ఇళ్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలను వ్యతిరేకిస్తామని తెలిపారు. విత్తన సవరణ చట్టం, విదేశాలతో వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. విదేశాల నుంచి పలు రకాల సరుకులను దిగుమతి చేసుకోవడం వల్ల దేశంలో రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు, విత్తన బిల్లు, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారని నాగరాజు ఆరోపించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కొత్త పథకాలను తీసుకువస్తున్నారని, గ్రామీణ ఉపాధి కూలీల హక్కులను కాపాడేందుకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, రమేష్, రాములు, అశోక్, నర్సింలు, శంకర్, పుష్ప, లక్ష్మి, షాకూర్ తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట్ మండలంలో ఆదర్శంగా నిలుస్తున్న సర్పంచ్ గీతా రాణి



**నవాబుపేట్, ఆగస్టు 10(జనంసాక్షి):**
ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నవాబుపేట్ మండల పరిధిలోని గ్రామ సర్పంచ్ గీతా రాణి గారు నిత్యం ప్రజల్లో ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పదవి అనేది అధికారం కాదు, ప్రజలకు సేవ చేసే ఒక గొప్ప అవకాశం అని నమ్ముతూ ఆమె ప్రతి రోజూ గ్రామంలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు.
గ్రామంలో నిరంతరం ఏదో ఒక సేవా కార్యక్రమం చేపడుతూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, మరియు హరితహారం వంటి కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు.
గ్రామ ప్రజలతో మమేకమవుతూ, వారి సుఖదుఃఖాల్లో భాగస్వామి అవుతున్న సర్పంచ్ గీతా రాణి గారి నిరంతర కృషిని చూసి నవాబుపేట్ మండల కేంద్రంలోని ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు మరియు ఇతర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోనే అన్ని గ్రామాలకు ఆమెను ఒక ఉత్తమ ఆదర్శ సర్పంచ్‌గా కొనియాడుతున్నారు.
తన గ్రామాన్ని మండలంలోనే కాకుండా జిల్లాలోనే అత్యుత్తమ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ఆశయమని ఈ సందర్భంగా సర్పంచ్ గీతా రాణి గారు పేర్కొన్నారు.



## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు కోసం నేడు సంతకాల సేకరణ



**జడ్చర్ల, ఆగస్టు 10 (జనంసాక్షి):** కావేరమ్మపేటలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు నిమిత్తం నేడు మంగళవారం ఉదయం 9 గంటలకు కావేరమ్మపేట మునిసిపల్ వార్డు భవనం నుండి సంతకాల సేకరణ కార్యక్రమము చేపట్టనున్నట్లు సబ్ రిజిస్ట్రార్ సాధన జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమానికి జడ్చర్ల, కావేరమ్మపేటలకు చెందిన ప్రజా ప్రతినిధులు, మేధావులు, పుర ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, వ్యాపారులు, యువకులు, అన్ని పార్టీల రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరూ ఉద్యమ స్ఫూర్తితో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# ఇందిరమ్మ ఇల్లు.. కలగానే మిగిలింది!

- **నాడు మంజూరైన బిల్లు అందలేదంటూ ఆవేదన..**
- **నేడు కొత్త ఇల్లూ మంజూరు కాలేదు**
- **వానొస్తే వలవల.. గాలి వీస్తే గలగల!**
- **సెంటు భూమి లేదు.. కూలి పనులతో కుటుంబ పోషణ**
- **శిథిలావస్థలో గూడు.. ఆదుకోవాలని బుడిగమల్ల కలమ్మ పరిపూర్ణ వేడుకోలు**

**అచ్చంపేట, జూన్ 10 (జనంసాక్షి):** పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అమలుచేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం తమకు మాత్రం అందని ద్రాక్షగా మారిందని నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం బి.కె. తిరుమలాపూర్ గ్రామానికి చెందిన బుడిగమల్ల కలమ్మ పరిపూర్ణ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ, అందుకు సంబంధించిన బిల్లు మాత్రం తమకు అందలేదని ఆమె చెబుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మరోసారి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నప్పటికీ, తమలాంటి నిరుపేద కుటుంబానికి ఇల్లు మంజూరు కాలేదని కన్నీటి పర్యంతమవుతున్నారు.

**వానొస్తే వలవల.. గాలి వీస్తే గలగల!**

సొంతంగా సెంటు భూమి కూడా లేదని, రోజువారీ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నామని కలమ్మ పరిపూర్ణ తెలిపారు. ప్రస్తుతం నివసిస్తున్న ఇల్లు శిథిలావస్థకు చేరిందని, చిన్నపాటి వర్షానికే ఇంట్లోకి నీరు చేరుతోందని వాపోయారు. గాలి బలంగా వీస్తే ఇల్లు ఎప్పుడు కూలిపోతుందోనన్న భయంతో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత తమకు లేదని,



ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇంటి సాయంపైనే ఆశలు పెట్టుకున్నామని తెలిపారు.

**అధికారులు స్పందించాలి...**

తమ కుటుంబ పరిస్థితిని అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తాము అర్హులైతే వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కలమ్మ పరిపూర్ణ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు

## కలగానే మిగిలిపోయిన రేవల్లి, తల్లునూర్ గ్రామాల రోడ్డు

- **2021లో తీర్మానం చేసినా కాగితాలకే పరిమితం**
- **చిన్నపాటి వర్షాలకే చిత్తడి**
- **తూడుకుర్తి - రేవల్లి రోడ్డు దుస్థితి**



**రేవల్లి, ఆగస్టు 10 (జనంసాక్షి):** రేవల్లి మండల ప్రజల చిరకాల కోరిక నెరవేరకుండానే మిగిలిపోతోంది. తూడుకుర్తి నుండి రేవల్లి వయా తల్లునూర్ వెళ్లే ప్రధాన రహదారిని 2021లో జిల్లా పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో అప్పటి రేవల్లి మండల జడ్పిటిసి బోర్ల భీమన్న ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ నుండి ఆర్‌డబి (రోడ్లు & భవనాలు) శాఖకు మార్చాలని తీర్మానం చేసింది. తీర్మానం చేసి మూడేళ్లు దాటినా ఇప్పటివరకు రోడ్డును ఆర్‌డబి శాఖకు బదిలీ చేయలేదు.

దీంతో రోడ్డు అభివృద్ధికి నిధులు రాక అద్వానంగా తయారైంది. రోడ్డంతా పెద్దపెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో చిన్నపాటి వర్షాలు కురిసిన రేవల్లి మండల కేంద్రానికి వెళ్లే దారి పూర్తిగా బురదమయంగా మారిపోతుంది ద్విచక్ర వాహనదారులు మండల కేంద్రానికి వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**పట్టించుకునే నాథుడే కరువు:**

2021 నుండి ఇప్పటివరకు ఏ ఒక్క ప్రజాప్రతినిధి గానీ, అధికారి గానీ ఈ రోడ్డు సమస్యను పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు వాపోతున్నారు. వర్షాకాలం రావడంతో గుంతల్లో నీరు నిలిచి రోడ్డు మరింత ప్రమాదకరంగా మారింది. ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు.

**జిల్లా సరిహద్దుల్లో ఉండడమే నిర్లక్ష్యం...**

ఎన్నో ఏళ్లుగా రోడ్డు వేయకపోవడానికి ప్రధాన కారణం రెండు జిల్లాలు నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల సరిహద్దుల్లో ఉండడమే ప్రధాన సమస్య అని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఉండడం వల్లనే ఏ ఒక్క జిల్లా పాలకులు, నాయకులు, అధికారులు గానీ పట్టించుకునే దిక్కే లేదని అన్నారు.

"రోజూ ఈ రోడ్డు మీదే జిల్లా కేంద్రానికి, మండల కేంద్రానికి వెళ్లాలి. పిల్లలు స్కూల్‌కు, రోగులు ఆసుపత్రికి వెళ్లాలంటే నరకం చూస్తున్నాం. తీర్మానం చేశారు కానీ పనులు మొదలుపెట్టలేదు. అధి కారులు వెంటనే స్పందించి రోడ్డును ఆర్‌డబికి మార్చి మరమ్మతులు చేపట్టా లని తల్లునూర్, తూడుకుర్తి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ రహదారి సమస్యను పరిష్కరించాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



**- ఎస్డి.అల్తాఫ్ తల్లునూర్ గ్రామస్తుడు**

## బాలానగర్ మండలం బాబాసాహెబ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణం వేగవంతం



**బాలానగర్, ఆగస్టు 10(జనంసాక్షి):** ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బాలానగర్ మండలంలోని బాబాసాహెబ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఈ నిర్మాణ పనులను అంబేద్కర్ సంఘం అధ్యక్షులు వస్పుల శేఖర్, ఉపాధ్యక్షులు ఏపూరి నర్సిములు స్వయంగా పర్యవేక్షిస్తూ, పనుల్లో చురుకుగా పాల్గొంటున్నారు.

గత కొంతకాలంగా స్థానిక యువత, దళిత సంఘాల సహకారంతో ఈ విగ్రహ ఏర్పాటుకు కృషి జరుగుతోంది. రాబోయే తరాలకు అంబేద్కర్ త్యాగాలు, సామాజిక న్యాయం, సమానత్వ సందేశాన్ని తెలియజేయడమే ఈ విగ్రహ నిర్మాణం యొక్క ముఖ్య ఉద్దేశమని సంఘ నాయకులు తెలిపారు.

వస్పుల శేఖర్ మాట్లాడుతూ "బాబాసాహెబ్ కలలుగన్న సమ సమాజ స్థాపనకు ఈ విగ్రహం ఒక చిహ్నంగా నిలుస్తుంది. ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. ఏపూరి నర్సిములు మాట్లాడుతూ "సంఘం సభ్యులందరి కృషి ఫలితంగానే ఈ పనులు వేగంగా సాగుతున్నాయి. త్వరలోనే ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తాం" అని అన్నారు.

## వందల ఏళ్ల దారిని బంద్ చేశారు




ప్రస్తుతం ఉన్న కోళ్ల ఫామ్ భవనానికి మాత్రమే పంచాయతీ అనుమతులు ఉన్నాయని, కొత్తగా చేపడుతున్న నిర్మాణం గురించి తమకు ఎలాంటి సమాచారం లేదని, దానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఉదయం తెలిపారు, ఆతర్వాత సాయంత్రానికి రెండు భవనములకు అనుమతులు ఉన్నాయని మాట మార్చి చెప్తున్నాడు.

**రైతుల ఆవేదన...**

కోళ్ల ఫామ్ నిర్మాణంతో ఎన్నో ఏళ్లుగా తమ వ్యవసాయ పొలాలకు వెళ్ళేందుకు దారి లేకుండా పోయిందని, రైతులు పూర్వ దారిలో తమ వ్యవసాయ పొలాలకు వెళ్తే కోళ్ల ఫామ్ యజమానులు బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి మా పొలాలకు వెళ్ళేందుకు దారి చూపాలని, రైతే రాజు అని పేరుకే చెప్తారని, వ్యాపారులకు అండగా నిలిచి రైతులకు ఇబ్బందలకు గురి చేస్తున్నారని, మా పొలాలకు వెళ్ళేందుకు దారి చూపక పోతే చుట్టూ ఉన్న రైతులతో ఉద్యమానికి కూడా వెనకాడమని కర్ని గ్రామ రైతులు మాజీ ఎంపీటీసీ రంగప్ప, మరో కౌలు రైతు లింగప్పలు హెచ్చరించారు.

## కోహెడలో అక్రమ రేషన్ బియ్యం నిల్వలపై పోలీస్ దాడులు



**కోహెడ, ఆగస్టు 10(జనంసాక్షి):** మండల కేంద్రంలోని పేర్యాల చొక్కా రావు ఓపెన్ ప్లాట్ లలో ఉన్న గుడిసెల లో నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు గుడిసెలలో అక్రమ రేషన్ బియ్యం నిల్వల ఉన్నట్లు తెలిసికొని గుడిసెల పై మెరుపు దాడులు నిర్వహించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం కోహెడ గ్రామ పరిధిలోని చొక్కారావు ఓపెన్ ఫ్లాట్‌లోని గుడిసెల లో అక్రమ రేషన్ బియ్యం నిల్వలు ఉన్నట్లు సమాచారం అందడంతో కోహెడ పోలీసులు తనిఖీలు చేపట్టారు. అక్కడ అందాద 5 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం నిల్వలు ఉండగా వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అక్రమ రేషన్ బియ్యం నిల్వ చేసిన వ్యక్తుల వివరాలు ఇలా ఉన్నాయి. 1.గంట సంపత్ తండ్రి . సారయ్య , 25 సం. గంగేద్దుల ,ఏ -2. బత్తుల కొమురయ్య తండ్రి . సమ్మయ్య 45 సం., కులము గంగేద్దుల గ్రామం నల్లగొండ మండలం తిమ్మాపూర్. ఏ -3 గంట శిరీష భర్త. సంపత్ , 22 సం, కులం గంగేద్దుల . కొండాపూర్ మండలం చిగురుమామిడి, ఏ -4 బత్తుల వినోద భర్త . రాజ్ కుమార్. 29 సం. కులం గంగేద్దుల ,గ్రామం నల్లగొండ. మండలం తిమ్మాపూర్, ఇంటి నెంబర్ 1-39/13, గ్రామం నల్లగొండ, మండలం. తిమ్మాపూర్ వీరు ప్రస్తుతం కొండాపూర్ గ్రామం లో నివాసం ఉంటున్నారని పోలీస్ లు తెలిపారు. అక్రమంగా బియ్యం నిలువ చేస్తే ఎంతటి వారయిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే జైలు శిక్ష కూడా తప్పదని ఈ సందర్భంగా ఎస్ ఐ పి అభిలాష్ హెచ్చరించారు.

## వార్డుల్లో పర్యటించిన సర్పంచ్... ప్రజా సమస్యలపై ఆరా





**ఉప్పునుంతల, (జనంసాక్షి):** మండల పరిధిలోని ఉప్పరిపల్లి గ్రామంలో సర్పంచ్ బొజ్జ గీతా అమరేందర్ రెడ్డి అన్ని వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వార్డులో ప్రజలను నేరుగా కలిసి గ్రామంలో నెలకొన్న సమస్యలు, మౌలిక వసతుల పరిస్థితిపై ఆరా తీశారు. ప్రజలు తమ సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని, ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రవాసి ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ చారి, వార్డు సభ్యులు వెంకటయ్య, లక్ష్మి, భారతమ్మ, పర్వతాలు, సువర్ణ, రేనమ్మతో పాటు గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, తోళ్ల రాజు, రమేష్ గౌడ్, పానుగంటి పర్వతాలు, శేఖర్ గౌడ్, గ్రామ యువకులు పానుగంటి శేఖర్, రేనయ్య, నందు, కుమ్మరి శివ, శ్రీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జంగిలి శ్రీనివాసులు జన్మదిన వేడుకలు



**వెల్దండ, ఆగస్టు 10 (జనంసాక్షి):** వెల్దండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జంగిలి శ్రీనివాసులు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించి కేక్ కటింగ్ చేసి అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముక్రాల శేఖర్, గుర్జటి ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీ లింగం,వార్డు సభ్యులు జంగిలి సునీత ఆనంద్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అంజి మాస్టర్,పార్టీ సీనియర్ పోలే అంజయ్య, అశోక్, జంగిలి ప్రవీణ్,వెంకటేష్,జగన్,సత్యం,యాదగిరి,రాజు,శ్రీను,దాసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు ప్రోత్సాహం.. భవితకు భరోసా

• 990కి పైగా ఇంటర్.. 585కి పైగా ఎస్సెస్సీ మార్కులు సాధించిన గురుకుల విద్యార్థులకు ఘన సన్మానం





**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 10 (జనంసాక్షి):** మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాసంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మహాత్మ జ్యోతిబాపూలే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని స్టేట్ ఎలక్ట్రిసిటీ యూనియన్ భవన్-327లో మహాత్మ జ్యోతిబాపూలే చారిటబుల్ ట్రస్ట్, బీసీ టీచర్స్ అసోసియేషన్, బీసీ ఎంప్లాయిస్ యూనియన్, క్లాస్మేట్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంతో పాటు, వారి ఉన్నత భవిష్యత్తుకు అండగా నిలవాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.
ఇంటర్మీడియట్‌లో 990కి పైగా మార్కులు సాధించిన ఎస్. సాయి లహరి (కల్వకుర్తి), పి. ఐశ్వర్య (పెద్దకొత్తపల్లి), ఎల్. మోక్ష (జంగారెడ్డిపల్లి), పి. జోష్నా (యంగంపల్లి), డి. పల్లవి (వెంకటాపూర్), ఎస్. శ్రీనిధి (జంగారెడ్డిపల్లి)లను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఎస్సెస్సీలో 585కి పైగా మార్కులు సాధించిన జె. హారిక (పెద్దగూడెం), ఎస్. సాయికిరెడ్డి (మాచినేనిపల్లి), ఎం. ప్రణతి (మాదారం), ఎం. రిషిక (పెద్దాపూర్), టీ. ఉమేష్ చంద్ర (కొల్లాపూర్), కే. ఆనంద్ (నీలాహాళి), ఏ. మానస (మేడపల్లి, వనపర్తి)లను అభినందించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు, మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసిన విద్యార్థులు ఇకపై ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను, ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ పట్టుదలతో ముందుకు సాగాలని అన్నారు. చెడు మార్గాలకు, చెడు ఆకర్షణలకు దూరంగా ఉంటూ విద్య, నైపుణ్యాభివృద్ధి, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని హితవు పలికారు. విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.
నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి అభినందించడం వారిలో మరింత ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థుల సమక్షంలో నిర్వహిస్తే మరింత స్ఫూర్తిదాయకంగా ఉంటుందని, ఇకపై కూడా అదే విధంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు భవిష్యత్తులో అవసరమైన సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు.
మున్సిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్ మాట్లాడుతూ కార్యక్రమంలో బాలికలు అధిక సంఖ్యలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ఉన్నత విద్యలోనూ రాణించి తల్లిదండ్రులకు, గురువులకు, తమ విద్యాసంస్థలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
సీనియర్ లెక్చరర్ మాసయ్య మాట్లాడుతూ పేదరికం విజయానికి అడ్డంకి కాదని అన్నారు. పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమతో చదువుకుంటే ఎవరైనా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని చెప్పారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం మార్కులకే పరిమితం కాకుండా నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని సూచించారు.ట్రస్ట్ ఫౌండర్ పచ్చిపాల సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎలాంటి సహాయ సహకారాలు అవసరమైనా తమ దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత వరకు అందిస్తామని తెలిపారు. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నామని, దేవికానీ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో ఎంతోమంది విద్యార్థులు కంప్యూటర్ విద్యను అభ్యసించి తమ జీవితాల్లో స్థిరపడుతున్నారని వివరించారు.బీసీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి సి. వెంకటయ్య మాట్లాడుతూ యువత చెడు ఆకర్షణలకు దూరంగా ఉంటూ మంచి లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు. విద్యార్థులు విద్యతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకుని సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీఈవో విజయ్ కుమార్, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి నారాయణ గౌడ్, క్లాస్మేట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్, బీసీటీఏ జిల్లా అధ్యక్షుడు సి. భాస్కర్, డీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కూరాకుల ఆంజనేయులు సోమశిల, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాసులు, సురేష్, గువ్వల రాములు, పచ్చిపాల సుదర్శన్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 23న నాగర్‌కర్నూల్‌లో నిర్వహించే భారీ సభను జయప్రదం చేయాలి

• బీఎంపీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ గద్దం విజయ్



**తాడూరు, ఆగస్టు 10 (జనంసాక్షి):** ఎస్సీ, ఎస్టీ, బీసీల హక్కులు, సంక్షేమ నిధుల సాధన కోసం ఈ నెల 23న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బహుజన్ ముక్తి పార్టీ (బీఎంపీ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎస్సీ, ఎస్టీ, బీసీల రణభేరి సభను విజయవంతం చేయాలని బీఎంపీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ గద్దం విజయ్ పిలుపునిచ్చారు. తాడూరు మండలంలోని రచ్చకట్ట వద్ద సోమవారం బహుజన్ ముక్తి పార్టీ నాయకులు రణభేరి సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గద్దం విజయ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయిస్తున్న నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయకుండా దారి మళ్లిస్తున్నారని ఆరోపించారు.రానున్న వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన నిధులు ఎంత? ఇప్పటివరకు ఎంత విడుదల చేశారు? ఎంత ఖర్చు చేశారు? ఎంత మొత్తం మిగిలి ఉంది? అనే వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి ఆర్థిక సంవత్సరంలో అసెంబ్లీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమానికి భారీగా నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటిస్తున్నప్పటికీ, ఆ నిధుల్లో సగం కూడా పూర్తిస్థాయిలో మంజూరు చేయడం, ఖర్చు చేయడం లేదని విమర్శించారు. కేటాయించిన నిధులను ఇతర ప్రాజెక్టులు, ఇతర పథకాలకు మళ్లించడం ద్వారా దళిత, బహుజన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కలిపి గత 12 సంవత్సరాల కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమానికి కేటాయించినట్లు పేర్కొన్న నిధుల్లో సుమారు రూ.2 లక్షల కోట్లను దారి మళ్లించారని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై రానున్న వర్షాకాల అసెంబ్లీసమావేశాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు సమగ్రంగా చర్చించాలని డిమాండ్ చేశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సంక్షేమానికి మరిన్ని నిధులు కేటాయించడంతో పాటు, కేటాయించిన ప్రతి రూపాయి ఆయా వర్గాల అభివృద్ధికే ఖర్చయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బహుజన వర్గాల హక్కులు, సంక్షేమ నిధుల సాధన కోసం నిర్వహిస్తున్న రణభేరి సభకు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలు, ఉద్యోగులు, యువత, మహిళలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని గద్దం విజయ్ విజ్ఞప్తి చేశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సంక్షేమ నిధుల రక్షణ, సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ రణభేరి సభను విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల డిమాండ్లను బలంగా వినిపించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సోషలిస్టు ఫోరం నాయకులు జిలకర రాష్ట్ర బాల స్వామి, భారత్ ముక్తి మోర్చా జిల్లా నాయకులు కర్నె లక్ష్మయ్య, అంతటి పరశురాములు, గొర్ల సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి



**రామచంద్రాపురం,ఆగస్టు 10(జనంసాక్షి):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని టీయూడబ్ల్యూజే--ఐజేయూ సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆగస్టు 11న ఉదయం 11 గంటలకు రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్‌లో పటాన్‌చెరు నియోజకవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందించడంతో పాటు నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన.. ఎమ్మెల్యే కసిరెడ్డి



**వెల్దండ, ఆగస్టు 10 (జనంసాక్షి):** చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన శివరాజా, పద్మమ్మ నాగమణి బైక్‌పై వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.తక్షణ ఆసుపత్రి ఖర్చులకు గాను ఆర్థిక సహాయం అందించారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం పాముకాటుకు గురై చికిత్స పొందుతున్న దొడ్లపాడు కంబాలపల్లి బుచ్చయ్యను పరామర్శించారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,వెంకటేశ్వర్లు గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్,వెల్దండ మండల పార్టీ అధ్యక్షుడు హరికిషన్ నాయక్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రతి సోమవారం ప్రజావాణి

- ఉర్కొండ ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి



**ఉర్కొండ,ఆగస్టు 10(జనంసాక్షి):** ఉర్కొండ మండల కేంద్రంలో ఇకనుండి "ప్రజావాణి" సభ ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుంది. మండల ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుంది. కనుక మండలంలోని వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు క్రమం తప్పకుండా హాజరుకావాలని, ప్రతివారం జరిగే ప్రజావాణి నివేదిత ఉన్నత అధికారులకు పంపించడం జరుగుతుంది. కార్యక్రమానికి హాజరు కాని అధికారులపై ఉన్నత అధికారులు చర్య తీసుకోవడం జరుగుతుందని ఎంపీడీవో ప్రకటనలో తెలిపారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ.. ఒకరు మృతి



**పాపన్నపేట, ఆగస్టు 10 (జనంసాక్షి):** ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఒకరు మృతి చెందారు. ఈ విషాద సంఘటన మెదక్ జిల్లా పాపన్నపేట మండలం యుసుఫ్ పేట శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు.. మెదక్ – బోడ్మట్‌పల్లి ప్రధాన రహదారి యూసుఫ్ పేట శివారులో సోమవారం రోడ్డు ప్రమాదం వెలుగు చూసింది. పాపన్నపేట గ్రామానికి చెందిన ఆకుల కృష్ణ (40) పని నిమిత్తం మెదక్ వైపు నుండి పాపన్నపేటకు ద్విచక్ర వాహనం పై వస్తుండగా,ముస్లాపూర్ గ్రామానికి చెందిన వారు ద్విచక్ర వాహనంపై మెదక్ వైపు వెళ్లే క్రమంలో ఎదురెదురుగా వారి వాహనాలు బలంగా ఢీకొన్నాయి. ఈప్రమాద ఘటనలో ఆకుల కృష్ణ కు తీవ్ర గాయాలై మరణించాడు. కృష్ణ పాపన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో (సిబ్బంది) కారోబార్‌గా పనిచేస్తున్నాడు. మృతుడికి భార్య సంగీత,ఒక కూతురు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

## కెసిఆర్ ఉచిత శిక్షణా శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు:పాల సాయిరాం,ఎడ్ల సోమిరెడ్డి



**సిద్దిపేట (జనంసాక్షి):** నిరుద్యోగులు, విద్యార్థులు ఉద్యోగాల కోసం ఆందోళన చేపడతామని హెచ్చరిస్తేనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోయి వచ్చిందని..అందుకే ఆమాత్రమైన పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేశారని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పాల సాయిరాం, ఎడ్ల సోమిరెడ్డిలు అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పోలీసు ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగుల కోసం మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆధ్వర్యంలో కెసిఆర్ ఉచిత కానిస్టేబుల్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో నిర్వహించిన కేసీఆర్ ఉచిత కోచింగ్ సెంటర్ల ద్వారా ఎంతోమంది పోలీసు కానిస్టేబుల్, గ్రూప్స్, ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడ్డారని గుర్తు చేశారు. చదువుపై ఆసక్తి ఉండి కోచింగ్ సెంటర్లకు ఫీజులు భరించలేక వెళ్లలేని వారికోసం హరీష్ రావు ఉచిత కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కోచింగ్ సెంటర్లో అడ్మిషన్ల కోసం త్వరలో ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించి ఎంపిక చేస్తామని... దరఖాస్తులు కూడా తీసుకుంటామని చెప్పారు, నిరుద్యోగ విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ మీడియా సమావేశంలో బిఆర్.ఎస్ నాయకులు మోహిజ్, పాపయ్య, సిద్దిపేట అర్బన్ మండలం ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నరేష్, సర్పంచ్‌లు నరేందర్ రెడ్డి, దేవయ్య, యువజన నాయకులు నరేందర్ రెడ్డి, రమేష్ పలువురు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఎస్టి మోర్చా కార్యవర్గ నియామకం



**మెదక్,ఆగస్టు 10(జనంసాక్షి):** భారతీయ జనత పార్టీ జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ రాధామల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నియమించారు. ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్, మాజీ జిల్లా అధ్యక్షుడు రెడ్యా నాయక్ భారతీయ జనతా పార్టీ ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మూడవత్ కుమార్ నాయక్‌ను నియమించడం జరిగింది అలాగే జిల్లా ఎస్టి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు రామచందర్ నాయక్ మూడవత్ శ్రీకాంత్ ఎస్టి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు నియమించడం జరిగింది అనంతరం జిల్లా అధ్యక్షుడు వాల్ దాస్ మల్లేష్ గౌడ్ వారికి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి రాగి రాములు మరి బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చేర్యాల-సిద్దిపేట రహదారిపై పగుళ్లు

- అధికారుల నిర్లక్ష్యంతో ప్రయాణికుల ఇబ్బందులు



**చేర్యాల, ఆగస్టు 10 (జనంసాక్షి):** చేర్యాల–సిద్దిపేట జాతీయ రహదారి 365బీ పై చేర్యాల మండలం తాడూరు క్రాస్ రోడ్డు కల్వర్టు వద్ద రోడ్డు వేసిన కొన్ని నెలలకే పగుళ్లు ఏర్పడ్డాయి. నిత్యం సిద్దిపేట, హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లే వందలాదిమంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆర్ అండ్ బి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పగుళ్ళను పూడ్చి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ప్రజలు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# మహబూబ్‌నగర్‌లో వామపక్షాల 'జైల్ భరో'.. ఉద్రిక్తం!

- రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి
- మహబూబ్‌నగర్‌లో వామపక్షాల రాస్తారోకో.. నేతల అరెస్ట్!









**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 10(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం 'జైల్ భరో' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం ప్రయాణీకులకు అంతరాయం కలిగిస్తూ రోడ్డుపైనే బైఠాయించి రాస్తారోకో నిర్వహించడంతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కార్మికులు, రైతుల జీవితాలతో మోదీ ప్రభుత్వం చెలగాటం: ఈ ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ రైతులను నట్టేట ముంచుతోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రైతులకు నష్టం చేకూర్చేలా తెచ్చిన నాలుగు నల్ల చట్టాలను, కార్మిక వ్యతిరేక కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మోదీ పాలనలో దేశంలో అన్నదాతలకు రక్షణ కరువైందని, శ్రామికవర్గం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను వీడకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పోలీసుల రంగప్రవేశం – ఆందోళనకారుల అరెస్ట్ రాస్తారోకో కారణంగా వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో పోలీసులు రంగంలోకి దిగారు. ధర్నా విరమించాలని నచ్చజెప్పినప్పటికీ నాయకులు వినకపోవడంతో ఇరువర్గాల మధ్య తోపులట జరిగింది. చివరకు పోలీసులు జోక్యం చేసుకుని జయలక్ష్మితో పాటు వామపక్ష నాయకులను, కార్యకర్తలను బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి అరెస్ట్ చేశారు. అనంతరం వారిని స్థానిక 2టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో రైతులు, కార్మికులు, వామపక్ష శ్రేణులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూమ్‌కు సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయండి



**పెబ్బేరు, ఆగస్టు 10(జనంసాక్షి):** గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్రూం,లు ఏర్పాటు చేశారు. పెబ్బేర్ జాతీయ రహదారిపై డబుల్ బెడ్రూం దగ్గర నుండి పెబ్బేరు టౌన్లోకి నిరంతరం మేము రాకపోకలు సాగించాల్సిందే.. లేకపోతే మరి జీవనం సాగడం కష్టంగా ఉంటుంది. అలా రాకపోకలు జరగాలంటే మేము అక్కడి నుండి పెబ్బేరుకు కాలి నడకన రావడానికి రెండు కిలోమీటర్ల దూరం అవుతుంది. నడవడం వల్ల సమయము మరియు 'నడవలేని పరిస్థితి అని మోటర్ సైకిల్ల మీద వెల్లవలసి వచ్చిన పరిస్థితి.ఉంది. తప్పని పరిస్థితిలో రావలసి వస్తుంది. మేము రోడ్డు దాటాలన్న మరియు వ్యతిరేఖ దిశలో వాహనములను నడపడం వల్ల ఎదురుగా వస్తున్న వాహనముల వలన "ఆక్సిడెంట్స్" జరుగు చున్నవి. చాలా మంది ఇలా ఆక్సిడెంట్ జరిగి ఇది వరకు ఆనాథలుగా మిగలి పోయారు. శనివారం జరిగిన ఆక్సిడెంటలో ఒకరు మరణించడం మరొక వ్యక్తి హస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. జాతీయ రహదారి అధికారుల నుంచి సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయాలని స్థానిక ఎస్సై వెంకటేష్ గౌడ్ కు కాలనీవాసులు వినతిపత్రం సమర్పించారు.

## బాధితునికి పడిపోయిన బ్యాగ్‌ని అప్పగించిన పోలీసులు



**మల్దకల్, ఆగస్టు 10 (జనంసాక్షి):** మండల పరిధిలోని మంగంపేట గ్రామానికి చెందిన కురువ వెన్నయ్య గత నెల11 తేదీన గవర్నమెంట్ లైసెన్స్ సర్వేయర్,సర్వే నిమిత్తం వారి గ్రామంలో నుండి గద్వాలకి బైక్ పై పోవుచుండగా మార్గమధ్యలో అమరవాయి,బూడిదపాడు గ్రామాల మధ్యలో తన బ్యాగు పడిపోయింది. అట్టి బ్యాగులో అతని వివివో మొబైల్ ఫోన్ 15000 రూపాయలు,సర్వే మిషన్ 50,000రూపాయలు ఉన్నాయని,మల్దకల్ ఎస్సై శ్రీహరికి దరఖాస్తు ఇవ్వగా ఎస్సై దరఖాస్తు తీసుకొని కానిస్టేబుల్ విజయరాజు ద్వారా సిఈఐఆర్, ప్రోటల్లో ఎంట్రీ చేసి సోమవారం మొబైల్ ఫోన్ సర్వే మిషన్ మొత్తము 65,000 రూపాయల విలువైన వస్తువులను బాధితుడికి అప్పగించారు.

# రాహుల్‌గాంధీ సభ సక్సెస్ కావడంతోనే నన్ను టార్గెట్ చేశారు

- నాపై పీడీ యాక్ట్ పెట్టేందుకు రాజకీయ కుట్ర జరిగింది
- టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- బిఎల్‌ఏలతో, ఎస్ఐఆర్ ముగింపు సమావేశం

**సంగారెడ్డి, ఆగస్టు 10 (జనంసాక్షి):** 2017లో సంగారెడ్డిలో రాహుల్‌గాంధీ సభను విజయవంతం చేసినందుకే తనను రాజకీయంగా దెబ్బతీసేందుకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్రలు చేసిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు. తనపై పీడీ యాక్ట్ పెట్టి ఏడాది పాటు జైలులో ఉంచేందుకు ప్రయత్నాలు జరిగాయని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.

సంగారెడ్డిలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏల ముగింపు సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా గతంలో తనపై జరిగిన రాజకీయ పరిణామాలను తొలిసారిగా కార్యకర్తలు, ప్రజలు, మీడియాకు వెల్లడిస్తున్నానని చెప్పారు.

2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంగారెడ్డికి మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రతిపాదనలు పంపించారని జగ్గారెడ్డి తెలిపారు. అనంతరం ఆ మెడికల్ కాలేజీని అప్పటి మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటకు తరలించారని ఆరోపించారు. సంగారెడ్డికి మెడికల్ కాలేజీ కోసం తాను మూడేళ్లపాటు పోరాటం చేశానని, ఆ ఉద్యమాన్ని అడ్డుకునేందుకు తనపై పోలీసులతో కేసులు పెట్టించే ప్రయత్నాలు జరిగాయని పేర్కొన్నారు.

2017లో సంగారెడ్డిలో రాహుల్‌గాంధీ సభ నిర్వహించాలని అప్పటి పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తనను కోరారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వలసలను అడ్డుకోవడంతో పాటు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు భారీ సభ నిర్వహించాలని నిర్ణయించామని, సుమారు మూడు లక్షల మందితో సభను విజయవంతం చేశామని తెలిపారు. సభ నిర్వహణ కోసం సుమారు రూ.6.5 కోట్ల వరకు అప్పు తీసుకున్నానని, సభ విజయవంతం కావడంతో తనపై రాజకీయంగా టార్గెట్ మొదలైందని ఆరోపించారు.

తనపై అక్రమాస్తులు, భూ వ్యవహారాలకు సంబంధించిన ఆరోపణలతో విచారణలు జరిపించారని జగ్గారెడ్డి తెలిపారు. అప్పటి సిటీ పోలీస్ కమిషనర్ మహేందర్‌రెడ్డితో పాటు విజిలెన్స్ విభాగానికి చెందిన ఓ ఐపీఎస్ అధికారి, నలుగురు డీఎస్పీలు తన వ్యవహారాలపై విచారణ జరిపారని చెప్పారు. అయితే తన వద్ద అక్రమ ఆస్తులు లేవని విచారణలో తేలిందని ఆయన పేర్కొన్నారు. పటాన్‌చెరు ప్రాంతంలోని భూ వ్యవహారాలపై కూడా విచారణ జరిపించారని, ఆ ప్రయత్నాలు కూడా ఫలించలేదని అన్నారు.

తనపై సుమారు 40 పిటిషన్లు వేయించి పీడీ యాక్ట్ కింద జైలుకు పంపేందుకు ప్రయత్నాలు జరిగాయని జగ్గారెడ్డి ఆరోపించారు. తనకు అప్పులు ఇచ్చిన వారితో ఫిర్యాదులు చేయించేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నించారని, అయితే వారు అందుకు నిరాకరించడంతో ఆ ప్రయత్నం విఫలమైందని తెలిపారు.

తనపై ఎలాగైనా పీడీ యాక్ట్ పెట్టాలనే ఉద్దేశంతో అప్పటి హోంమంత్రి మహమూద్ అలీ వద్ద సమావేశం నిర్వహించారని జగ్గారెడ్డి ఆరోపించారు. పోలీసులు కూడా తనపై పీడీ యాక్ట్ పెట్టేంతగా కేసులు లేవని చెప్పడంతో చివరకు పాస్‌పోర్ట్ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపారని ఆయన పేర్కొన్నారు.

"ఇన్నాళ్లు ఈ విషయాలను నా మనసులోనే దాచుకున్నాను. నేను ఎన్ని కష్టాలు పడ్డానో నాకు మాత్రమే తెలుసు. నా బాధలను నా భార్యకు కూడా పూర్తిగా చెప్పలేదు. ఈ విషయాన్ని రాహుల్‌గాంధీకి కూడా చెప్పలేదు. అయితే సంగారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు, మీడియాకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతో ఇప్పుడు చెబుతున్నాను" అని జగ్గారెడ్డి అన్నారు.



హరీశ్‌రావును తాను వ్యక్తిగతంగా నిందించడం లేదని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. "హరీశ్‌రావును తప్పుపట్టను.. నిందలు వేయను. రాహుల్‌గాంధీ సభ విజయవంతం కావడంపై కేసీఆర్ సీరియస్ అయి ఉండవచ్చు. ఆ సమయంలో రాజకీయ వ్యూహంలో భాగంగానే నన్ను టార్గెట్ చేసి ఉండవచ్చు" అని వ్యాఖ్యానించారు.

తాను రివెంజ్ పాలిటిక్స్‌కు దూరంగా ఉంటానని, రాజకీయాల్లో వాస్తవ సమస్యలపై పోరాడటమే తన విధానమని చెప్పారు. "ఇన్నాళ్లు నా ఆట, పాటలనే చూశారు. కానీ నా ఆవేదన, బాధలను నేనే అనుభవించాను. రివెంజ్ పాలిటిక్స్ నేను చేయను.. రియల్ పాలిటిక్స్ చేస్తా" అని జగ్గారెడ్డి అన్నారు.

కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, జూలకంటి ఆంజనేయులు, కూన సంతోష్, ప్రవీణ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్ట్

## డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలి: మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి



**జడ్చర్ల, ఆగస్టు 10 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, వెనక్కి పంపిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పత్రికా ప్రకటన ద్వారా ఈ మేరకు స్పందించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను కేంద్రం వెనక్కి పంపడం దుర్మార్గమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ప్రాజెక్ట్‌పై చిత్తశుద్ధి లేదని తేటతెల్లమైందని, రెండు జాతీయ పార్టీలు పాలమూరు జిల్లాకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణకు అన్యాయం జరుగుతున్నా 16 మంది ఎంపీలు నోరు విప్పకపోవడం విడ్డూరమని, నీటి హక్కులను కాంగ్రెస్, బీజేపీ కలిసి ఏపీకి దోచిపెడుతున్నాయని, ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరును వలసల జిల్లాగా మార్చిన కాంగ్రెస్, ఇప్పుడు మరోసారి తీరని అన్యాయం చేస్తోందన్నారు. చంద్రబాబు కోసం బీజేపీ తెలంగాణ హక్కులను కాలరాస్తోందని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామన్న ప్రధాని మోదీ హామీని నిలబెట్టుకోకుండా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా రాష్ట్రాల ప్రాజెక్టులకు ఇస్తూ తెలంగాణ పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలోనే ప్రాజెక్టును చేపట్టి 90 శాతం పనులు పూర్తి చేయడంతో పాటు, అన్ని అనుమతులు సాధించామని లక్ష్మారెడ్డి గుర్తుచేశారు.

## పాకాల యశోద రెడ్డి 97వ జయంతి,సాహిత్య సదస్సు




**మల్దకల్ ఆగస్టు 10 (జనంసాక్షి):** తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో తెలంగాణా మహిళా సాహిత్య సంస్కృతిక సంస్థ పాలమూరు ఆధ్వర్యంలో ఆచార్య పాకాల యశోదా రెడ్డి 97వ జయంతి సందర్భంగా ఈనెల తొమ్మిది పది తేదిలో రెండు రోజుల సమగ్ర సాహిత్య రాష్ట్ర స్థాయి సదస్సు తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ సదస్సుకు సోమవారం అధ్యాపకులు బసవరాజప్ప పాల్గొని ఆచార్య పాకాల యశోద రెడ్డి కథలు తెలంగాణ యాస వైశిష్ట్యం అనే అంశంపై పత్రసమర్పణ చేశారు.కథలు అనుభవ జ్ఞానాన్ని,అనుభుతిని, అందిస్తూ,తెలుగుభాష సౌందర్యాన్ని, పదప్రయోగాలు తెలంగాణ యాసలో యాశోద రెడ్డి కథల్లో చూడవచ్చుని తెలియజేశారు. పత్రసమర్పణ చేసినందూకు ప్రశంస పత్రం మెమెంటో తో అభినందించారు.పాకాల యశోదారెడ్డి కూతురు ఆచార్య లక్ష్మీరెడ్డి,తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి డాక్టర్ నామోజీ బాలాచారి,కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య పిల్లలమర్రి రాములు, ద్రావిడ విశ్వవిద్యాలయపూర్వ డీన్ ఆచార్య పులికొండ సుబ్బాచారి,తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం, తెలంగాణ మహిళా సాహిత్య సంస్కృతిక సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ,ప్రధాన కార్యదర్శిదర్శి శాంతా రెడ్డి, చుక్కాయిపల్లి శ్రీదేవి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయప్రద,తెలుగుభాష చైతన్య సమితి అధ్యక్షుడు బడేసాబ్,సంపాదకులు వి జయప్రకాష్, సాహిత్యవేత్తలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

### అక్రమ ఇసుక రవాణాకు

## పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

- ఎస్సై శ్రీనివాస్ యాదవ్





**మిడ్జిల్, ఆగస్టు 10(జనంసాక్షి):** ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాసులు యాదవ్ ఉన్నారు. సోమవారం తెల్లవారుజామున అంజన మూడు గంటల సమయంలో దుందుభి నాది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు పోలీసులు సమాచారం మేరకు పట్టుకున్నరు. పోలీస్ స్టేషన్ ధుందుభి నది నుండి అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను గుర్తించి తనిఖీ చేశారు. డ్రైవర్లను విచారించగా, వాహనానికి సంబంధించిన ఎలాంటి అనుమతి పత్రాలు తన వద్ద లేవని తెలిపాడు. డ్రైవర్:గ్రా. అంజనేయులు, వయస్సు 25 సంవత్సరాలు, ఈ కులం: గౌడ్, వృత్తి: డ్రైవర్, నివాసం: వడ్యాల గ్రామం. అదేవిధంగా మావిళ్ళ మన్యం తండ్రి వెంకటయ్య మిడిల్ గ్రామానికి చెందిన వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మండలంలోని దుందిపి పరవాక ప్రాంతంలో ట్రాక్టర్ ద్వారా అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని ఇలాంటి సంఘటనకు పాల్పడుతున్న ట్రాక్టర్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయబడుతుందని హెచ్చరించారు ఇకనైనా అనుమతులు తీసుకొని అవసరమైన ప్రతి ఒక్కరికి ఇసుక రవాణా చేయవలసిందిగా సూచించారు.

### ఐజ మండలంలో

## 77 గ్రాముల గంజాయితో 3 గురు అరెస్ట్



**ఐజ, ఆగస్టు 10(జనంసాక్షి):** ఐజ మండలం భూంపురం గ్రామ శివారులోని చిన్నానపల్లి కాల్వ కల్వర్టు వద్ద ఐజ ఎస్ఐ గారి ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు.

తనిఖీల సమయంలో బైక్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి తనిఖీ చేయగా, బైక్‌లోని కవర్‌లో గంజాయి ఉండటాన్ని గుర్తించారు. పంచుల సమక్షంలో వారిని విచారించగా, ూ1 అనిల్ గత సంవత్సరం నుండి తన పొలంలో గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు, తన స్నేహితుడు ఖ.విష్ణుతో కలిసి ఐజలో అమ్మేందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపాడు. వారి వద్ద 77 గ్రాముల గంజాయి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అదేవిధంగా ఈ గంజాయి విత్తనాలు ఐజ కు చెందిన పరుష రాముడు ఇచ్చినట్లు నిందితులు చెప్పారు. దీంతో పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేశారు. ఈరోజు ముగ్గురిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు పంపారు.